నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

మన రాష్ట్రం మన పత్రిక

శుక్రవారం FRIDAY 20.12.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4

సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 195 || వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

మార్చి 21 నుంచి టెన్త్ పరీక్షలు

షెడ్యూల్ విడుదల చేసిన ఎస్సెస్సీ బోర్డు

› 8

'బలగం' మొగిలయ్య కన్నుమూత

అనారోగ్యంతో జానపద కళాకారుడు మృతి

› 12

7 లక్షల కోట్లు అప్పంటే

అసెంబ్లీ సాక్షిగా కడిగి పారేసిన మాజీ ఆర్థిక మంత్రి

₹ కోర్టుకీడుస్తం

పదేండ్లలో బీఆర్ఎస్ చేసింది 4.17 లక్షల కోట్లు మాత్రమే

ఇందులో ఏదైనా తప్పంటే మంత్రి భట్టి ఇప్పుడే చెప్పాలి

తర్వాత ఎవరైనా 7 లక్షల కోట్లంటే హక్కుల నోటీసిస్తం

లీగల్ నోటీసులు పంపిస్తం.. కోర్టులకు గుంజి తీరుతం

కాంగ్రెస్ నేతలకు హరీశ్‌రావు ఘాటు హెచ్చరిక

శ్వేతపత్రం లెక్కలతోనే సర్కారు ఆటకట్టించిన వైనం

రేవంత ప్రభుత్వం రుణాలపై సాధికారిక గణాంకాలు

ఏడాదిలో కాంగ్రెస్ సర్కారు అప్పు 1.27 లక్షల కోట్లు

ఈ లెక్కన ఐదేండ్లలో చేసే అప్పు 6.38 లక్షల కోట్లు

మీరు చేస్తున్నది ఎక్కువా? పదేండ్లలో మేం చేసిందా?

20 వేల కోట్ల అప్పు కోసం 400 ఎకరాలు అమ్మేశారు!

రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేసిన కేటీఆర్‌పై కేసులా?

పాలన చేతగాక.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నరు

తనను 'దొంగ' అనడంపై తీవ్ర ఆగ్రహం

ఎవడా యూజ్‌లెస్ ఫెలో అంటూ హరీశ్‌రావు ఫైర్

హైదరాబాద్, డిసెంబర్ 19(నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పు రూ.4.17 లక్షల కోట్లు మాత్రమేనని, ఎవరైనా మళ్లీ రూ.7 లక్షల కోట్లు అని అంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరించారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 7 డిసెంబర్ 2023 నుంచి 31 మార్చి 2024 వరకు చేసిన అప్పు రూ.15,118 కోట్లు బీఆర్ఎస్ ప్రభుత్వ అప్పుల ఖాతాలో వేశారని మరోసారి స్పష్టంచేశారు. గురువారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. అప్పులకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం గోబెల్స్ ప్రచారం చేస్తూ బీఆర్ఎస్‌ను బద్నాం చేయడమే పనిగా పెట్టుకున్నదని విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అప్పులను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ ఖాతాలో వేసి తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

కాంగ్రెస్ అప్పు బీఆర్ఎస్ ఖాతాలో వేస్తారా?

'ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క విడుదల చేసిన ఆర్థిక శ్వేతపత్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.6.71 లక్షల కోట్ల అప్పు చేసినట్టు చూపించారు. ఇది పూర్తిగా తప్పు. భట్టి ›6వ పేజీలో

అప్పులు ఎంతలా...

1. ఎఫ్ఆర్‌బీఎం అప్పు రూ. 3,89,673 కోట్లు
2. కార్పొరేషన్ అప్పులు రూ. 1,27,208 కోట్లు
3. ప్రభుత్వ గ్యారెంటీ రుణాలు, చెల్లించాల్సిన అవసరం లేని రుణాలు రూ. 95 వేల కోట్లు
4. ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వని రుణాలు, చెల్లించాల్సిన అవసరం లేనివి రూ. 59 వేల కోట్లు
   మొత్తం అప్పు 6.71 లక్షల కోట్లు
5. ప్రభుత్వం చెల్లించాల్సిన అవసరం లేని అప్పు మొత్తం రూ. 1,54,876 కోట్లు (3+4)
6. బీఆర్ఎస్ తీసుకోని అప్పు రూ. 99,385 కోట్లు ★

మొత్తం అప్పు రూ. 4.17 లక్షల కోట్లు

★ ఉమ్మడి ఏపీ నుంచి వారసత్వంగా వచ్చిన అప్పు రూ. 72,658 కోట్లు
★ ఈ ప్రభుత్వంలో డిసెంబర్ నుంచి మార్చి వరకు చేసిన అప్పు రూ. 15,118 కోట్లు
★ 2014 కన్నా ముందు గ్యారెంటీల పేరుపై వారసత్వంగా వచ్చిన అప్పు 11,609 కోట్లు

జైలు నుంచి విడుదలై తెలంగాణ భవన్‌కు వచ్చిన పట్నం నరేందర్‌రెడ్డికి హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న లగచర్ల మహిళలు

కొడంగల్ నుంచే రేవంత్ పతనం

రాజకీయకుట్రతోనే నాపై అక్రమ కేసు పెట్టించారు

జైలు నుంచి విడుదల తర్వాత పట్నం నరేందర్‌రెడ్డి

న్యాయం గెలిచిందంటూ కార్యకర్తల హర్షధ్వానాలు

చర్లపల్లి జైలు వద్ద బీఆర్ఎస్ శ్రేణుల ఘనస్వాగతం

హైదరాబాద్ కాప్రా డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): కొడంగల్ నుంచే సీఎం రేవంత్‌రెడ్డి పతనం మొదలైందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మండిపడ్డారు. తాను ఏ తప్పూ చేయకపోయినా లగచర్ల ఘటనకు కుట్ర చేశానంటూ అక్రమ కేసు పెట్టించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకీయకుట్రలో భాగంగానే తనమీద, కేటీఆర్ మీద అక్రమ కేసులు పెట్టారని నిప్పులుచెరిగారు. ఫార్మా విలేజ్ కోసం భూసేకరణకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణలో జరిగిన ఉద్రిక్తతల కేసులో అరెస్టయి జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న కొడంగల్ మాజీఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బెయిల్‌పై విడుదలైన తర్వాత మాట్లాడుతూ రైతుల కోసం ఎన్నిసార్లు జైలుకు వెళ్లటానికైనా సిద్ధమని స్పష్టంచేశారు. తనతో పాటు, రైతుల బెయిల్ కోసం కృషి చేసిన కేటీఆర్‌కు, పార్టీ లీగల్‌సెల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఒక్క కేసే కాదు.. ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని తేల్చిచెప్పారు. నరేందర్‌రెడ్డి విడుదల సందర్భంగా గురువారం సాయంత్రం 5 గంటలకే మాజీమంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చర్లపల్లి జైలు వద్దకు వందలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకున్నారు. జైలు ›9వ పేజీలో

పార్లమెంటులో తోపులాట

ఇండియా - ఎన్డీఏ ఎంపీల మధ్య ఘర్షణ.. బీజేపీ ఎంపీలు సారంగి, ముకేశ్‌కు గాయాలు

అంబేద్కర్‌కు అవమానంపై ఇరుపక్షాల ఆందోళన

పార్లమెంటు మకరద్వారం వద్ద ఎంపీల గలాటా

రాహుల్ గాంధీ తోసేయడం వల్లే.. బీజేపీ ఆరోపణ

బీజేపీ ఎంపీలే ఖర్గే, రాహుల్‌ను నెట్టేశారు: కాంగ్రెస్

అంబేద్కర్‌ను అవమానించారని ఇండియా-ఎన్డీయే కూటమి సభ్యులు పరస్పరం ఆరోపించుకుంటూ గురువారం పార్లమెంటు ప్రాంగణంలో నిరసనలకు దిగారు. ఈ క్రమంలో మకరద్వారం వద్ద ఇండియా, ఎన్డీయే కూటముల ఎంపీలు ఎదురుపడటంతో తోపులాట చోటుచేసుకున్నది. ఈ ఘటనలో ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. రాహుల్‌గాంధీ తోయడంతోనే ఎంపీలు గాయపడ్డారని బీజేపీ ఆరోపించింది. రాహుల్‌పై పోలీసు కేసు నమోదైంది. బీజేపీ ఎంపీలే తమను తోసేశారని కాంగ్రెస్ ఆరోపించింది. › 7

తెలంగాణ ఫలం.. సాగు జలం..

'ఇరిగేషన్' విభాగంలోనూ విప్లవాత్మక సంస్కరణలు

కేసీఆర్ జల విజయాలను ఆవిష్కరించిన ఆర్బీఐ

బీఆర్ఎస్ హయాంలో శరవేగంగా ప్రాజెక్టులు పూర్తి

మిషన్ కాకతీయ, పునరుజ్జీవ పథకాలతో సత్ఫలితాలు

భూగర్భ జలాల వృద్ధి.. తొలగిన తాగు, సాగు కష్టాలు

తెలంగాణకు గుండెకాయగా కాళేశ్వరం ప్రాజెక్టు

పెరిగిన సాగు పారకం 97.48 లక్షల ఎకరాలు ›||

మణికొండ మున్సిపాలిటీ పరిధి అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని అనుహార్ మార్నింగ్ రాగా అపార్ట్‌మెంట్స్‌లో హైడ్రా తొలగించిన షెటర్లు

అపార్ట్‌మెంట్‌లోకి హైడ్రా

అల్కాపూర్‌లో 14 షెటర్లను తొలగించిన మున్సిపల్ సిబ్బంది

మున్సిపల్, హైడ్రా అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం

అన్నిచోట్లా ఇలాగే కూల్చేస్తారా అంటూ వ్యాపారుల ప్రశ్న

హైదరాబాద్ సిటీబ్యూరో/మణికొండ, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అనధికారిక నిర్మాణాలపై హైడ్రా, మున్సిపల్ అధికారులు గురువారం చర్యలు తీసుకున్నారు. రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్‌గా షెటర్లు నిర్మించి, వ్యాపారాలు చేస్తూ నివాసితులకు ఇబ్బందులు కలిగిస్తున్నారన్న ఫిర్యాదుపై హైడ్రా ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని అనుహార్ మార్నింగ్ రాగా అపార్ట్‌మెంట్స్‌లో 14 షెట్టర్లను ›8వ పేజీలో

పేదలవి కూల్చేశారు.. ఎమ్మెల్యేని వదిలేశారు!

మైలార్‌దేవ్‌పల్లిలో ఆక్రమణల తొలగింపు

పేదోళ్ల వ్యాపార సముదాయాలు కూల్చివేత

దుర్గానగర్ చౌరస్తాలో రోడ్డును ఆక్రమించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

పట్టించుకోని జీహెచ్ఎంసీ అధికారులు

ఎమ్మెల్యేకో న్యాయం.. పేదోడికో న్యాయమా?

అంటూ చిరువ్యాపారుల ఆగ్రహం › 8

పెద్దాపూర్ గురుకులంలో మరో విద్యార్థికి పాముకాటు

కోరుట్ల దవాఖానలో చికిత్స.. బుధవారమే ఓ విద్యార్థికి పాముకాటు

వరుస ఘటనలతో తల్లిదండ్రుల ఆందోళన.. రాస్తారోకో › 8